నమస్తే తెలంగాణ

# నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

17 ఏప్రిల్ 2024

పేజీలు 8





నమస్తే మిత్రమా!

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?

ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి

**96725 33434**

మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

86396 99985

86396 99986


# పదితో రైల్వేలో కానిస్టేబుల్ కొలువులు

**రైల్వే శాఖ.. దేశంలో అత్యధిక ఉద్యోగులను కలిగిన ప్రభుత్వ శాఖల్లో రెండో స్థానంలో ఉంది. రైల్వేలో కేవలం డిగ్రీ/పదో తరగతితో కొలువుల కోసం ప్రస్తుతం నోటిఫికేషన్ విడుదలైంది. భద్రమైన కొలువులు, మంచి జీతభత్యాలు, చక్కటి పదోన్నతులకు అవకాశం. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

**మొత్తం ఖాళీలు**

**4660**




## రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్)

- దేశవ్యాప్తంగా అన్ని రీజియన్లలో 6,800 రైల్వే స్టేషన్లు, 7000 ప్యాసింజర్ ట్రెయిన్స్, 4000 గూడ్స్ ట్రెయిన్స్ ప్రతి రోజు 22 మిలియన్ల ప్రజలను, మూడు మిలియన్ మెట్రిక్ టన్నుల సరకును రవాణా చేస్తుంది. ఈ వ్యవస్థల రక్షణ బాధ్యతను చూడటానికి ఏర్పాటు చేసిందే ఆర్‌పీఎఫ్.

**మొత్తం ఖాళీలు:** 4660

**వీటిలో పోస్టుల వారీగా..**

ఎస్ఐ- 452 ఖాళీలు

కానిస్టేబుల్- 4208 ఖాళీలు

**ప్రారంభ వేతనం**

ఎస్ఐ- రూ.35,400/-

కానిస్టేబుల్- రూ.21,700/-

**ఎవరు అర్హులు?**

- కానిస్టేబుల్ పోస్టులకు పదోతరగతి లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉన్నవారు ఈ పరీక్షకు అర్హులు.
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 18-28 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఎస్ఐ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత తోపాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **వయస్సు:** 2024, జూలై 1 నాటికి 20-28 ఏండ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక**

- రాతపరీక్ష (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్- సీబీటీ), ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా




### దేశవ్యాప్తంగా ఉన్న ఆర్‌ఆర్‌బీ రీజియన్లు

అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గోరఖ్‌పూర్, గువాహటి, జమ్మూ-శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబై, ముజఫర్‌నగర్, పాట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో

**చివరితేదీ:** మే 14

వెబ్‌సైట్:https://rpf.indianrailways.gov.in/RPF